
ప్రజాశక్తి

ఆదివారం 16 నవంబర్ 2025

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు: మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని వారి బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వాలని సమ్మె కాలపు జీతాలు ఇవ్వాలని చనిపోతే ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కార్పొరేషన్ కార్యాలయం వద్ద చేస్తున్న నిరసన ధర్నా శనివారం నాటికి 12వ రోజుకు చేరుకుంది. సిఐటియు రూరల్ అధ్యక్షులు ఎం సుధాకర్ మాట్లాడుతూ గత 12 రోజుల నుంచి మున్సిపల్ కార్మికులు నిరసన తెలియజేస్తుంటే అధికారులు కానీ ప్రభుత్వంగానీ స్పందించకపోవడం శోచనీయమన్నారు. కరోనా కష్టకాలంలో మున్సిపల్ కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఫణంగా పెట్టి ప్రజలకు సేవలు అందించిన మున్సిపల్ కార్మికులకు నేడు వారిని పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కరోనాకాలంలో మున్సిపల్ కార్మికులను ఫ్రంట్ లైన్ వారియర్ గా చెప్పిన పాలకులు ప్రస్తుతం వీరి సమస్యలను విస్మరించడం శోచనీయం వెంటనే అధికారులు పాలకులు మంత్రులు స్పందించి వీరి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేందుకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసినారు లేకపోతే ఆందోళన ఉధతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిఐటియు నాయకులు కత్తి శ్రీనివాసులు, బుజ్జమ్మ రెడ్డమ్మ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.




ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలతో ముందుకు సాగక ఎక్కడేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా ఉన్న ఇఫ్కో కిసాన్ సెజ్ పనులు వేగవంతం కానున్నాయి.. విశాఖపట్నంలో జరుగుతోన్న పారిశ్రామిక సమ్మిట్‌లో శనివారం ఇఫ్కో ఛైర్మన్, ఎంపితోపాటు ముఖ్యులతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా సమావేశ ˜మయ్యారు...కిసాన్ సెజ్ ముందుకు వెళ్లకపోడానికి కారణాలను అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది. ప్రభుత్వం నుంచి ఏం కావాలనే విషయాలను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం... ప్రభుత్వం ఆంక్షలు తొలగించి, సహకారం అందిస్తే సుమారు రూ.25 వేల నుంచి రూ.30 వేల కోట్లు పెట్టుబడులు. సుమారు 25 వేల మంది యువతకు ఉద్యోగం, ఉపాధి కల్పిస్తామని ఇఫ్కో యాజమాన్యం సిఎంకు హామీ ఇచ్చినట్లు తెలిసింది. అందుకు సిఎం అంగీకారం తెలిపి, ప్రభుత్వం నుంచి అన్నిసదు పాయాలు కల్పిస్తామని, వేగంగా కిసాన్ సెజ్‌ను అభివృద్ధి చేయాలని కోరినట్లు తెలిసింది... ఇందుకోసం కిసాన్ సెజ్ అధికారులు, ఉన్నతా ధికారులతో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం... 40 సంవత్సరాలుగా ఖాళీగాఉన్న ఇక్కడ పరిశ్రమలు వస్తే జిల్లాలోని యువతకు, ఉద్యోగ, ఉపాధి దొరుకుతోంది. ప్రస్తుతం అనుకూలంగా ఉన్న ప్రదేశం కూడా ఇదే కావడం విశేషం..

'కిసాన్' సెజ్‌ను ముందుకు తీసుకెళ్లండి..!

- ◆ప్రభుత్వ సహకారం ఉంటుంది
- ◆ఇఫ్కో ఛైర్మన్, ఎండితో సిఎం చంద్రబాబు భేటి
- ◆రూ.30 వేల కోట్ల పెట్టుబడులు..25 వేల ఉద్యోగాలు
- ◆ఆంక్షల నుంచి విముక్తి కావాలన్న అధికారులు
- ◆కిసాన్‌సెజ్‌లో పనులు వేగవంతం



సిఎం చంద్రబాబునాయుడుతో భేటీ అయిన ఇఫ్కో ఛైర్మన్, ఎండి తదితరులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఇఫ్కో ఎరువుల పరిశ్రమ కోసం కొడవలూరు మండలం, రేగడ చెలిక వద్ద 30 సంవత్సరాల క్రితం సుమారు 2776 రైతులు నుంచి తీసుకున్నారు. అప్పుడు ఎరువుల పరిశ్రమ రాలేదు. 2007లో ఈ భూములను కిసాన్‌సెజ్‌కు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కేటాయించారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు చేయాలని ఆదేశించారు. అప్పటి నుంచి ఆశించిన స్థాయిలో పరిశ్రమలు రాలేదు.. ప్రస్తుతం 150 ఎకరాల్లో గమేశా, మరో 150 ఎకరాలు కోకో కోలా కంపెనీలు తీసుకున్నారు. గమేశా తాత్కాలికంగా నిలిచిపోయాయి. కోకోకోలా ప్రోసెస్‌లో ఉంది. ఇప్పటికే కనిగిరి నుంచి సెజ్ వరకు 14 కిలో మీటర్లు పైప్‌లైన్ వేశారు. ఇఫ్కో ఇక్కడ మౌలిక వసతులు కోసం రూ.870 కోట్లు కేటాయించినట్లు తెలిసింది. తైవాన్, సింగపూర్, నుంచి ఫుడ్ ప్రాసెస్ కంపెనీలు, యుకె నుంచి మరో కంపెనీ పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు సమచారం. ఇక్కడ దగ్గర్లో దగదర్తి విమానాశ్రయం, రైల్వే స్టేషన్, జాతీయ రహదారి అందుబాటులో ఉండడంతో కిసాన్ సెజ్‌కు కలిసొచ్చే అంశాలుగా చెప్పొచ్చు. అనేక పరిశ్రమలు రాడానికి సిద్ధంగా ఉన్న ఇక్కడ ఉన్న కొన్ని సమస్యలతో వెనక్కి వెళుతున్నాయని తెలుస్తోంది.

మీకు ఏం కావాలో చెప్పండి : సిఎం

1997లో ఇఫ్కో కిసాన్ సెజ్ కోసం భూములు తీసుకున్నారని,ఇప్పటి వరకు పరిశ్రమలు పెద్దగా రాలేదు.. కారణాలను చెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరా తీసినట్లు తెలిసింది. విశాఖపట్నంలో జరిగిన సమ్మెట్‌లో శనివారం ఇఫ్కో ఛైర్మన్ దిలీప్ సంఘానీ, ఎండి కిరీట్ జె పటేల్, జాయింట్ ఎండి రాకేష్ కపూర్, కిసాన్‌సెజ్ సిఇఒ సుధాకర్‌తో సిఎం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఇప్పటికే రూ.300 కోట్లు ఖర్చు చేశామని, లీగల్ సమస్యల తోపాటు, ప్రభుత్వం నుంచి కొన్ని ఆంక్షల కారణంగా పరిశ్రమల ఏర్పాటు ఆలస్యం అవుతుందని చెప్పినట్లు తెలిసింది. కిసాన్ సెజ్‌లో పరిశ్రమల ఏర్పాటు ఆలస్యం అవుతోందని 2017-2024 వరకు పబ్లిక్ ఇంట్రస్ట్ లిటికేషన్ కేసుండగా, ఇందులో జడ్జిమెంట్ వచ్చిందని, . 16 నెలల క్రితం భూములను 22 ఎ కింద చేర్చారని, . మాస్టర్ ప్లాన్ మార్పు చేయాలని రూ.23 కోట్లు చెల్లించాలనే డిమాండ్ ఉంది. లేవుట్, మార్ట్‌గేజ్, వంటి సమస్యలతో భూములు కేటాయింపులు చేయలేకపోతున్నామని, సిఎం దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిసింది. . ఈ కారణంగా అనేక పెద్ద పరిశ్రమలు వెనక్కి వెళ్లినట్లు తెలిపారు. ఇండాస్ కాఫీ కంపెనీ సింగపూర్ వెళ్లిందని, సిఆర్‌డబ్ల్యుసి , మనీ నవరత్న - ఇఫ్కో జాయింట్ వెంచర్, ఇఫ్కో , స్పెయిన్ కంపెనీ జాయింట్ వెంచర్‌ను జలందర్‌కు ఇఫ్కో నానో ఎరువుల పరిశ్రమ బెంగుళూరుకు . సౌత్ కొరియా బ్యాటరీ వాహనాల తయారీ కేంద్రం యుకెలో ఏర్పాటు చేసుకున్నారని, . ప్రభుత్వ సహకారం పెద్దగా లేకపోవడంతో వచ్చే పరిశ్రమలు వెళ్లిపో తున్నాయనే విషయాన్ని ఇఫ్కో సిఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అన్ని పరిశీలించిన సిఎం కీలకమైన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.


ఇఫ్కో ప్రభుత్వం సమన్వయంతో ముందుకెళ్తాం..

నెల్లూరు జిల్లాలో ఇఫ్కో కిసాన్ సెజ్ ఎంతో కీలకమైనది. పరిశ్రమ ఏర్పాట్లు ఉన్న అన్ని సమస్యలను పరిష్కారిస్తామని, అందుకు ఏర్పాట్లు చేయాలని పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని సిఎం చంద్రబాబునాయుడు ఆదేశించినట్లు సమాచారం. ఎపిఐఐసితో కలిసి పనిచేయాలని సిఎం కోరినట్లు తెలిసింది. ప్రభుత్వం, కిసాన్ సెజ్ కలిసి పనిచేయాలని, అప్పుడే ఆ ప్రాంత యువతకు ఉద్యోగం, ఉపాధి దొరుకుతుందని చెప్పినట్లు సమాచారం. ప్రభుత్వ సహకారం వస్తే సుమారు రూ.30 వేల కోట్లు పెట్టుబడులు, 25 వేల మందికి ఉద్యోగం, ఉపాధి దొరుకుతుందని ఇఫ్కో యాజమాన్యం సిఎంకు హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఇదే జరిగితే కిసాన్ సెజ్‌లో త్వరలో పరిశ్రమలు ఏర్పాటు ఊపందుకుంటుంది.

ఉగ్ర దాడులను ఖండించండి..

ప్రజాశక్తి-నెల్లూరు

దేశ వ్యాప్తంగా జరుగుతున్న మతోన్మాద ఉగ్రదాడులను ప్రతి ఒక్కరు ఖండించాలని ప్రజా సంఘాల కమిటీ పిలుపు నిచ్చింది. శనివారం నగరంలో గాంధీబొమ్మ దగ్గర మతోన్మాద ఉగ్రదాడులను ప్రతి ఒక్కరు ఖండించాలని ప్రజా సంఘాల కమిటీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.వి. రమణ మాట్లాడుతూ ఉగ్ర దులను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. మతోన్మాద ఉగ్రదాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. డాక్టర్ రఫీ మాట్లాడుతూ మతం ఆధారంగా ఏ దాడి జరిగిన లౌకిక భారతదేశంలో ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ ఆరు నెల కాలంలో రెండు దాడులు జరిగాయని నిందితులు ఏ మతం వారైనా ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా తగు జాగ్రత్తలు తీసుకొని దాడులు జరగకుండా చూడాలని తెలిపారు. ఐద్వా జిల్లా అధ్యక్షులు శివకుమారి మాట్లాడుతూ దాడుల తర్వాత చనిపోయిన వ్యక్తుల కుటుంబాల పరిస్థితి ఏంటి దయనీయంగా ఉంటుందో కూడా ఆలోచించాలని, దాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొండా ప్రసాద్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ అజీజ్, కాంగ్రెస్ మైనారిటీ నాయకులు హనీఫ్, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ రఫీ, ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, ఫయాజ్, చాన్ బాషా, నజీర్ భాష, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బిపి నరసింహా, ఐద్వా జిల్లా నాయకులు సుబ్బమ్మ, షంషాద్ తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న నాయకులు

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

పోలీస్‌స్టేషన్ ఎదుట గ్రామస్తులు ఆందోళన

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

డ్రైవర్ అతివేగం..అజాగ్రత్తగా వెళ్తూ మహిళ ప్రాణం పోవడానికి కారకుడయ్యాడు. మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామి కొండకింద ముఖద్వారం వద్ద శనివారం ఉదయం 10 గంటల సమయంలో జరిగిన ఈ ఘటన మండలంలోని చుండి గ్రామానికి చెందిన ఇరపని దత్తమణిశ్రీ (28) మతి చెందారు. వలేటివారిపాలెం ఎస్ఐ మరిదినాయ డు తెలిపిన వివరాల మేరకు మతురాలు దత్తమణిశ్రీ తన భర్త మాధవరావుతో కలిసి శనివారం ఉదయం 7 గంటలకు మాలకొండ లక్ష్మీనరసింహస్వామి. దర్శనానికి కాలినడకన వెళ్తోంది. భార్యాభర్తలు మాధవరావు, దత్తమణిశ్రీలు రోడ్డు, మార్జిన్ దిగి కాలినడకన కొండకింద ముఖద్వారం వద్దకు వెళ్లే సరికి కందుకూరు నుంచి పామూరు వైపు అతి వేగంగా వెళ్తున్న కారు కాలినడకన వెళ్తున్న దత్తమణిశ్రీని ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన దత్తమణిశ్రీని 108 వాహనంతో కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే మ తి చెందినట్లు ఎస్ఐ మరిదినాయుడు తెలిపారు. దత్తమణిశ్రీ మృతదేహాన్ని కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుభ సభ్యులకు అప్పగించారు. ఈ ప్రమాదంలో మాధవరావు తప్పించుకొని ప్రాణాప్రాయం నుంచి బయటపడ్డాడు. కారు డ్రైవర్‌ను అదువులోకి తీసుకొని కారును స్వాధీనం చేసుకున్నారు. మతురాలు దత్తమణిశ్రీ భర్త పిర్యాదు మేరకు కేసు.కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.గ్రామస్తులు మృతదేహాన్ని వలేటివరిపాలెం పోలీస్టేషన్ ఎదుట ఉంచి ఆందోళన చేశారు. మృతురాలు కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

నెల్లూరులో ఎక్స్‌ప్రెస్ వే నిర్మించండి..

కేంద్ర మంత్రికి ఎంఎల్ఎ 'సోమిరెడ్డి' లేఖ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : నెల్లూరు నగరంలో పెరుగుతోన్న ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ పివి నరసింహరావు ఎక్స్‌ప్రెస్ వే లాగా ఇక్కడా నిర్మించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి లేఖ రాశారు.. ఆయన ఆ లేఖలో పెన్నానది నుంచి బుజబుజనెల్లూరు వరకు ఎక్స్ ప్రెస్ వే నిర్మాణంతో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కావడంతో పాటు ప్రమాదాలకు చెక్ పడే అవకాశం ఉందని పేర్కోన్నారు. నెల్లూరు నుంచి చెన్నయ్ వరకు జాతీయ రహదారిని ఆరులైన్లుగా విస్తరించేందుకు అనుమతి ఇచ్చినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని అయ్యప్పగుడి, కనుపర్తిపాడు, చింతారెడ్డిపాళెం క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు అండర్ బ్రిడ్జిల (ఆర్.యూ.బి) నిర్మాణాలు చేపట్టినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న నెల్లూరు నగరంలో మౌలిక వసతుల బలోపేతానికి, రవాణా సదుపాయాల మెరుగుదలకు ఈ నిర్మాణాలు దోహదం చేస్తాయన్నారు. ఈ మూడు ఆర్.యూ.బీల నిర్మాణం చేపట్టినప్పటికీ సుందరయ్య కాలనీ, ఎన్టీఆర్ నగర్, కోడూరు బీచ్, మైపాడు బీచ్ రోడ్డుల క్రాసింగ్ ల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, మరోవైపు పెన్నానది వద్ద నుంచి బుజబుజనెల్లూరు వరకు జాతీయ రహదారికి ఇరువైపులా నెల్లూరు నగరం వేగంగా విస్తరిస్తోందని తెలిపారు. ఎక్స్ ప్రెస్ వే అందుబాటులోకి వస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారమై రోడ్డు ప్రమాదాలు తగ్గడమే కాకుండా నెల్లూరు నగరం మరింత అభివృద్ధి చెందేందుకు దోహదం చేస్తుంది పేర్కొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లా మలేరియా అధికారిణి హుసేనమ్మ రాజాగారి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బట్వాడిపాలెంలో ఎస్‌సి సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో తనిఖీ చేశారు. విద్యార్థులకు సీజనల్ వ్యాధులు నివారణకు అవగాహన కల్పించారు. శనివారం నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో డిఎంఒ మాట్లాడుతూ దోమలను లార్వా దశలోనే నిర్మూలిం చాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలన్నారు. మలేరియా పట్టణ విభాగం హెల్త్ సూపర్ వైజర్ శ్రీధర్, ఆరోగ్య సహాయకులు నంద కుమార్, ఆరోగ్య కేంద్రం ఆరోగ్య సహాయకులు ఆలీ రెహమాన్ , సచివాలయం ఆరోగ్య కార్యదర్శి ప్రేమ కుమారి, ఆశా కార్యకర్తలు సరోజినీ, సునీత, వార్డెన్ సౌజన్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు సీజనల్ వ్యాధులు రాకుండా నిరోధించడానికి అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు అధికారులను కోరారు గుడ్లూరు మండల పరిషత్తు కార్యాలయంలో వైద్య అధికారిని రమ్య దీపిక పంచాయతీ రాజు అధికారులతో సీజనల్ వ్యాధులపై సమీక్ష నిర్వహించారు. మురుగునీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. రక్షిత నీరు పరిశుభ్రంగా అందజేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఇంటింటికి నీటి శుద్ధి కోసం క్లోరేషన్ మాత్రలు సరఫరా చేయాలని దోమలు నివారణకు ప్యాగింగు చేయాలని అధికారులను కోరారు రక్షిత నీరు సరఫరా చేస్తున్న పైపులు లీకేజీల్ని లేకుండా పూర్తిస్థాయి మరమ్మతులు చేయాలని, కాచి వడపోసిన నీటిని తాగాలని గుడ్లూరు వైద్య అధికారిని రమ్య రెడ్డి తెలిపారు ఏఎన్ఎంలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సమీక్షిస్తున్న అధికారులు

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయ అనివేటి మండప నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. శనివారం జొన్నలగడ్డ సత్యనారాయణ భార్య కోటేశ్వరమ్మ కుమారుడు మురళీకృష్ణ, కోడలు సౌజన్య లు 1,00,000 విరాళం ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావు, పిడికిటి వెంకటే శ్వర్లు లకు అందజేశారు. మురారి శెట్టి బదరీనాథ్ భార్య సాయి సుధీర కుమారులు వెంకట రాకేష్, వెంకట రాహుల్ కలసి రూ. 25,116 విరాళాన్ని అందజేశారు. దాతలకు పునర్నిర్మాణ కమిటీ సభ్యులు అభినందనలె తెలిపారు. మంగపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



సంతకాల సేకరణ

ప్రజాశక్తి-కందుకూరు : మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి రచ్చబండ ,కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శనివారం పట్టణంలోని 23 వ వార్డులో శనివారం ప్రారంభించారు. పట్టణం లోని 23వ వార్డు లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం 23వ వార్డ్ అధ్యక్షులుగా షేక్ మస్తాన్ వలిని ఎన్నుకున్నారు. వైసిపి పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ,రాష్ట్ర బూత్ కమిటీ సభ్యులు గణేశం గంగిరెడ్డి, తల్లపనేని గోపి,షేక్ రహీం, కోటేశ్వరరావు,ఉప్పుటూరి నాగేశ్వ రావు,దేవరకొండ ఆదిలక్ష్మి, మస్తాన్ బాషా,షేక్ బాజీ ,షేక్ ఫ యాజ్, షేక్ అఫ్జల్,షేక్ సమీర్,షేక్ ఖాదర్,షేక్ సిద్దిక్, షేక్ వసీం ఉన్నారు.



విద్యారంగ సమస్యలపై పోరాటం : ఎస్ఎఫ్ఐ

ఘనంగా నగర మహాసభ

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తు ఎస్ఎఫ్ఐ ఒక బలమైన విద్యార్థింగా సంఘంగా గుర్తింపు పొందిందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు టి.విక్రమ్ అన్నారు. శనివారం నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో ఎస్ఎఫ్ఐ నగర కమిటీ మహాసభ నిర్వహించారు.ఈ మహాసభను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి. విక్రమ్ మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ1970లో ఎస్ఎఫ్ఐ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు విద్యారంగ సమస్యల కోసం విద్యార్థులను కలుపుకొని ఎస్ఎఫ్ఐ బలమైనటువంటి పోరాటాలు కార్యక్ర మాలు నిర్వహిస్తూ దేశంలోనే బలమైనటువంటి విద్యార్థి సంఘంగాగుర్తింపు పొందినదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తయినప్పటికీ విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలు ఏవి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. దాదాపు 6000 కోట్లకు పైగా విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయన్నారు.విద్యార్థులకు సంబంధించినటువంటి ఏవైతే 77 జీవోను వెంటనే రద్దుచేసి పీజీ విద్యార్థులకు స్కాలర్షిప్ అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నూతన కమిటీ ఎన్నిక

అనంతరం నెల్లూరు నగర నూతన కమిటీని ఎన్ను కున్నారు. అధ్యక్ష కార్య దర్శులుగా షేక్. అక్రమ్ , జి .విష్ణువర్దన్, ఉపా ధ్యక్షులుగా వెంకట నాగేంద్ర సహాయ కార్య దర్శులుగా నాగూర్, కమిటీ సభ్యులుగా సుమంత్, సుకు మార్ , రెహాన్, అజీజ్, హసీం, రహీం, చరణ్ ఎన్నికయ్యారు.



అధ్యక్ష, కార్యదర్శులు షేక్ అక్రమ్, జి విష్ణువర్ధన్

'విప్రో'లో 95 మంది విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-కందుకూరు

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఈ విద్యాసంవత్సరంలో ప్లేస్‌మెంట్ రంగంలో మరో కీలక ఘట్టాన్ని నమోదు చేసిందనికళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల విజయ్ శ్రీనివాస్ తెలిపారు. నవంబర్ 14న జరిగిన విప్రో ఆన్ క్యాంపస్ డ్రైవ్‌లో కళాశాలకు చెందిన తుది సంవత్సరం విద్యార్థులలో మొత్తం 95 మంది ఎంపికయ్యారని శనివారం ప్రకటించారు. ఎంపికైన విద్యార్థుల వివరాలు విప్రో సంస్థ నుంచి అధికారిక నియామక మెయిల్స్ కళాశాలకు అందాయన్నారు. ఈ నియామకాలు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ శాఖల విద్యార్థులకు లభించాయన్నారు.ఈ విద్యా సంవత్సరంలో కళాశాల నుండి మొత్తం ఐదువందలకుపైగా ఉద్యోగ ఆఫర్ లెటర్లు రావడం గర్వకారణమని విజయ్ శ్రీనివాస్ తెలిపారు. ఐటీ రంగం చవిచూస్తున్న సవాళ్ల నేపథ్యంలో 95 మంది విద్యార్థులు విప్రోలో ఎంపిక కావడం సంస్థ నిబద్ధత, శిక్షణా విధానానికి నిదర్శనమని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ మార్గదర్శకత్వం, ప్లేస్‌మెంట్ విభాగం కృషి, విద్యార్థుల నిబద్ధత కలిసి ఈ సంవత్సరాన్ని ప్రత్యేకంగా నిలబెట్టాయన్నారు. విజయోత్సవాల్లో విభా గాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.



ఉద్యోగాలు పొందినవారితో కరస్పాండెంట్ కంచర్ల విజయ శ్రీనివాస్

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత



కందుకూరులో..

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రతి నెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం "వ్యక్తిగత - సామూహిక శుభ్రత" అనే అంశంపై జిల్లా పోలీసు కార్యాలయం , జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు పోలీసు స్టేషన్లలో పోలీసు అధికారులు సిబ్బందితో కలిసి, స్వచ్ఛత, శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నగరంలో ర్యాలీతో పాటు మానవహారం నిర్వహించారు. పోలీసు శాఖ ఉన్నతాధికారులు మాట్లాడుతూ శుభ్రత ఒక వ్యక్తి యొక్క బాధ్యత మాత్రమే కాదు, సమాజం యొక్క సామూహిక బాధ్యత అన్నారు.ఎస్‌బి డిఎస్‌పి శ్రీనివాసరావు, డికెడబ్ల్యూ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రమణ రెడ్డి, కళాశాల సిబ్బంది,విద్యార్థినులు, ఎస్‌బి-1 సిఐ వెంకటేశ్వరరావు, ఎస్‌బి-2 సిఐ శ్రీనివాస రెడ్డి, ఆర్ఐ అడ్మిన్ హరిబాబు, ఆర్ఐ వెల్ఫేర్ రాజారావు, హెంగార్డు ఆర్ఐ పౌల్ రాజ్, దర్గామిట్ట సిఐ కళ్యాణ్ రాజు, పిసిఆర్ సిఐ భక్తవత్సల రెడ్డి, ఆర్ఎస్ఐ లు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం జరిగింది.ఎన్ఎస్ఎస్,మహిళా సాధికారత విభాగం వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వ్యక్తిగత పరిశుభ్రత ,సామాజిక పరిశుభ్రత అనే అంశంపై డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ అందరిని ఆకట్టుకునేలా చేసింది. అనంతరం జరిగిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్ మాట్లాడారు. సామాజిక శ్రేయస్సు దృష్ట్యా ,వ్యక్తిగత ఆరోగ్యం దృష్ట్యా ఏ విధంగా చూసినా సామాజిక శుభ్రత వ్యక్తిగత శుభ్రత మొదలైన విషయాల్లో వ్యక్తులు బాధ్యత కలిగి ఉండడం ఎంతో అవసరమని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమానికి విచ్చేసిన జరుగుమల్లి మండల పంచాయతీ సెక్రటరీ ప్రసాద్ మాట్లాడారు. ఐక్యూఏసి కన్వీనర్ డాక్టర్ పి రాజగోపాల్ బాబు, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ కె .సుజాత, ఎన్. ఎస్ .ఎస్. కోఆర్డినేటర్స్ డాక్టర్ కె.వి. పద్మావతి , కోటపాటి నరేష్ రాజా, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ .వి .శ్రీహరి , డాక్టర్ ఎన్ .తిరుపతి స్వామి పలువురు అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఐక్యూఏసి కన్వీనర్ డాక్టర్ పి రాజగోపాల్ బాబు, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ కె .సుజాత, ఎన్. ఎస్ .ఎస్. కోఆర్డినేటర్స్ డాక్టర్ కె.వి. పద్మావతి పాల్గొన్నారు.



జూనియర్ కళాశాలలో.. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యాలు పరిరక్షించబడతాయని టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి తెలిపారు.శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు పిచ్చి మొక్కలను తొలగించి,శుభ్రంచేశారు.

ఉలవపాడులో



ప్రజాశక్తి-ఉలవపాడు : జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉలవపాడు లో స్వచ్ఛంధ్ర- స్వర్ణాంధ్ర లో భాగంగా శనివారం వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డి. సుజాత పాల్గొని మట్లా డారు. విద్యార్థులందరూ తమ వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన కలిగి ఉండి సమాజంలో తోటి వారికి కూడా అవ గాహన కల్పించాలని తెలిపారు.ఆంగ్ల అధ్యాపకులు వి.ఎస్. ప్రసన్న కుమార్ మాట్లాడారు. అనంతరం కళాశాల విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీకేంద్రంలో.. 'స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర లో మీ గ్రామం' కార్యక్రమంలో భాగంగా శనివారం ఉలవపాడు 4వ అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల తల్లులు లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఒ డి మాధవి లత పాల్గొని మాట్లాడారు.

గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-నెల్లూరు : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలలు అని జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ అధికారి పి. వేణుగోపాల్ రెడ్డి అన్నారు.శనివారం ఉదయం నెల్లూరు రేబాలవీధిలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జాతీయ గ్రంథలయ వారోత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన పుస్తకప్రదర్శనను జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి గుర్రప్ప, నెల్లూరు అర్బన్ తహసీల్దార్ షఫీమాలిక్ ప్రారంభించారు. పుస్తకాల ప్రదర్శనలో భారత రాజ్యాంగం వ్రాతపతి, గాంధీజీ జీవితచరిత్రకు సంబంధించిన అరుదైన చిత్రాలు గల పుస్తకాలు, బాలలకు ఉపయోగపడే కథలు, బొమ్మలపుస్తకాలు ఇంకా అతి ప్రాచీన పుస్తకాలను పొందుపరిచారు. ఈ సందర్భంగా జిల్లా సమాచార పౌరసంబంధాలశాఖ అధికారి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడారు. ఇంకా నెల్లూరు అర్బన్ తహశీల్దార్ షఫీ మాలిక్ మాట్లాడారు. సభ అనంతరం ఆహుతులకు గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె కుమార్ రాజా పుస్తకాలు బహుకరించారు.



కందుకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు శాఖ గ్రంథాలయంలో 58 వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా సిహెచ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు. విద్యార్థులతో గ్రంథాలయం ఉపయోగాలు వాటి ఆవశ్యకత గురించి వివరించారు.గ్రంథ పాలకురాలు పి నాగరాజుని పాల్గొన్నారు.

ఉలవపాడు : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల వేడుకల్లో భాగంగా శనివారం స్థానిక శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించినట్లు గ్రంథపాలకుడు డి.కోటేశ్వరావు తెలిపారు.రేపటి నుంచి జరిగే వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొని గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయాలని కోటేశ్వరావు తెలిపారు.

కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి-కందుకూరు : ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ యూనియన్ సిఐటియు రాష్ట్ర మహాసభలు ఈనెల 15, 16 ఒంగోలులో జరుగుతున్న సంద ర్భంగా శనివారం జరిగిన ర్యాలీ బహిరంగ సభలో కందుకూరు మున్సిపాలిటీ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం దగ్గర నుంచి ఆర్‌టిసి డిపో పక్కనున్న కొత్త మార్కెట్ వరకు ర్యాలీ అక్కడ బహిరంగ సభ జరిగింది. కందుకూరు సిఐటియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శేషమ్మ, కొండమ్మ ,రవణమ్మ ,యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్ఏ గౌస్, సిఐటియు కందుకూరు పట్టణ టౌన్ కార్యదర్శి జి రమేష్ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



హైకోర్టు న్యాయమూర్తి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

మాలకొండ శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామిని శనివారం హైకోర్టు జడ్జి సుజాత దర్శించుకున్నారు.హైకోర్టు జడ్జి సుజాతకు ఆలయ అధికారులు మేళతాళాలు తో స్వాగతం పలికారు ఆమె వెంటనకందుకూరు సివిల్ జడ్జి సునీల్ కుమార్రెడ్డి, డిఎస్పీ బాలసుబ్రమణ్యం, గుడ్లూరు సిఐ మంగారావు, కందుకూరు సిఐ అన్వర్ బాషా, వలేటివారిపాలెం ఎస్ఐ మరిదినాయుడు, మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మనరసింహం ఉన్నారు.

'మాలకొండ ఆదాయం రూ. 14.39 లక్షలు

మండలంలోని మాలకొండ శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం భక్తుల సందడి నెలకొంది. ఆలయానికి వివిధ మార్గాల ద్వారా రూ.14,39,921 ఆదాయం లభించినట్లు ఆలయ డిప్యూటీ కమీషనర్ ఎస్. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

'కావలి' అభివృద్ధికి ఎంఎల్‌ఎ కృష్ణారెడ్డి కృషి



ప్రజాశక్తి-అల్లూరు : కావలి నియోజకవర్గ అభివృద్ధికి ఎంఎల్‌ఎ కావ్య కృష్ణారెడ్డి విశేషకృషి చేస్తున్నారని టిడిపి నాయకులు పేర్కొన్నారు. మండల పరిధిలో కావలి ఎంఎల్‌ఎ దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి 57వ జన్మదిన వేడుకలు వైఎస్ఆర్ కాంప్లెక్స్ వద్ద 57 కేజీలను కేకను కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బండి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చదువుకున్న యువతీ యువకులకు నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత ఉపాధి కల్పించే విధంగా ఎన్నో పరిశ్రమలు తేవడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా కావలిని కనకపట్నం చేసేందుకు నియోజకవర్గ ప్రాంతంలో రూ.5వేల కోట్లతో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో బిపిసిఎల్ రిఫైనరీ భారతదేశంలో అనేక రాష్ట్రాల్లో ప్రయత్నం చేశాయని కానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువ నాయకుడు లోకేష్ కేంద్ర ప్రభుత్వంతో పోరాడి జిల్లాలోని కావలి నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతం అని ఆ ఫ్యాక్టరీని స్థాపించినట్లు బండి శ్రీనివాసులు పేర్కొన్నారు. అనంతరం కేకును కట్ చేసి నాయకులకు ఒకరికొకరు తినిపించుకున్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంచిపెట్టి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పెన్నాడెల్టా వైస్‌ఛైర్మన్ బీద గిరిధర్, పలగాటి శ్రీనివాసన్ రెడ్డి, బండి అమర్ రెడ్డి, సామంతుల కిరణ్, ఆట తిరుమల, కాళహస్తి వెంకటేశ్వర్లు, ఇందుపూరు పిఎసిఎస్ ఛైర్మన్ హరికృష్ణ, రామిశెట్టి కృష్ణచైతన్య, రేబాల శంకర్‌రెడ్డి, చెంతాటి కృష్ణమోహన్, నాయకులు పాల్గొన్నారు.

బిసి బాలికల హాస్టల్ ప్రారంభం



ప్రజాశక్తి-కావలి : కావలి వెంగళ రావు నగర్‌లో ఎంఎల్‌ఎ క్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహం -2ను శనివారం ప్రారంభోత్సవం చేశారు. ఇప్పటికే ఉన్న బిసి బాలికల వసతి గృహంలో విద్యార్థినుల ఒత్తిడి నేపథ్యంలో అదనంగా మరొక బిసి బాలికల వసతి గృహాన్ని ఎంఎల్‌ఎ ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించారు. సదరు ప్రారంభోత్సవ వేడుకలలో విద్యార్థుల మధ్యన, గౌరవాసనసభ్యులు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థినుల చేతులమీదుగా భారీ కేక్ కట్ చేయించి, పుట్టినరోజు శుభాకాంక్షలు శుభాభినందనలు తెలియజేశారు. తదుపరి దుప్పట్లు విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమాధికారి వి.వెంకటలక్ష్మమ్మ, సహాయ బిసి సంక్షేమాధికారి వి.అరుణమ్మ, విశ్రాంత సహాయ బిసి సంక్షేమాధికారి ఎ.సాల్మన్ రాజు ప్రసాదు, విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి షేక్. బాషా, సోమశిల ప్రాజెక్ట్ మాజీ ఛైర్మన్ కె.మధుబాబు నాయుడు, 26వార్డ్ ఇంచార్జ్ జి.వి నాయుడు, వసతి గృహ సంక్షేమాధికారులు, బి.నాగేశ్వరి, బి.విజయలక్ష్మి, బి.కె. చలపతిరావు, బి.శ్రీకాంత్, వి.నరసింహం, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నాగశిలల ప్రతిష్ఠ



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని నెర్దనంపాడులో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామిసహిత శ్రీ భవానీ శంకర స్వామి, భక్తాంజనేయ స్వామి వార్ల ఆలయ ప్రాంగణంలో నాగశిలల ప్రతిష్ఠను గ్రామస్తులు, పెద్దలు వైభవంగా నిర్వహించారు. ఉదయం 6గంటలకు సుప్రభాత సేవ, వేద పారాయణములు, ప్రతిష్ఠాంగ న్యాస హోమములు, శాంతి పౌష్టిక హోమములు, మూల మంత్ర హోమములు, గర్భ, రత్న న్యాసం, యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, బింబ కళాన్యాసం, మహాధనము, బలి ప్రధానము, పూర్ణా హుతి, సర్వ దర్శనము, శ్రేయా సంపాదనములు, మంగళ హారతి, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

40 సవర్ల బంగారం అపహరణ



ప్రజాశక్తి - ఉదయగిరి : తాళం వేసిన ఉపాధ్యాయుడి ఇంట్లో 40 సవర్ల బంగారంను గుర్తుతెలియని దుండగులు అపహరించుకు పోయిన ఘటన శనివారం స్థానిక కాలనీలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయులు తిరుపతయ్య నివాసంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. వివరాల మేరకు.. గుర్తు తెలియని దుండగులు తాళం వేసి ఉన్న ఇంట్లో చొరబడి బీరువాను ధ్వంసం చేసి అందులో ఉన్న 40 సవర్ల బంగారం, రూ.5వేలు నగదును అపహరణ చేశారని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు వివరాల మేరకు ఉపాధ్యాయిని కుమార్తె కౌన్సిలింగ్ కోసం వెళ్లి రెండో కుమార్తెను చూసి తిరిగి శనివారం ఉదయం ఇంటికి రాగానే ఇంటి తలుపులు ధ్వంసం చేశారని ఇంట్లో బెడ్‌రూమ్‌లో ఉన్న బీరువాను కూడా ధ్వంసం చేసి అందులో ఉన్న బంగారం నగదును తీసుకువెళ్లారని వాపోయారు. ఈ విషయమై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఫిర్యాదు అందుకున్న సిఐ వెంకట్రావు ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి ఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్లూస్ టీం వచ్చి జరిగిన ఘటన స్థలాన్ని పరిశీలించారు. త్వరలోనే నిందితులన పట్టుకుంటామన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-బిట్రగుంట : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం బోగోలు పంచాయతీ కార్యాలయంలో ఎంపిడిఒ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో బోగోలు పంచాయతీ కార్యాలయంలో గ్రంథాలయ వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రంథాలయం ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి పాఠశాల విద్యార్థులు, ఆధ్యాపకులు, బోగోలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గంథ మహోత్సవం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలం కేంద్ర పరిధిలోని గండువారిపల్లెలో వెలసి ఉన్న ఆస్థానే కాదరి చమన్ మహబూబియా స్వాములవారి గత మూడు రోజులు పాటు జరుగుతున్న గంథ మహోత్సవం శనివారం రోజు మధ్యాహ్నం 12 గంటలకు తహలీల్ ఫాతిహ కార్యక్రమంతో ముగిసింది. ఈ సందర్భంగా పీఠాధిపతి హజరత్ పీర్ సయ్యద్ మహబూబ్ అలీ భాషా ఖాదరి అల్ కలందర్ నాయిబ ఏ బుహు రోషన్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అంతేకాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు వివిధ ప్రదేశాల నుంచి గంథ మహోత్సవానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఆ స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని తెలిపారు.

నేడు యాదవ వన భోజనం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలో యాదవ వన భోజనాలు కార్యక్రమం ఆదివారం పిఎన్ఆర్ గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా యాదవ ట్రస్ట్ చైర్మన్ నాగకిశోర్ తెలియజేశారు. ఆయన సభావేదిక, భోజన ఏర్పాట్లు, మెడికల్ క్యాంప్ అతిథులకు ప్రత్యేక వసతులపై సంఘం నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతీ ఒక్కరుపాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. మహిళలు ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పాల్గొని మహిళా శక్తిని చాటి చెప్పాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ పద్మజ యాదవ్ కోరారు. యాదవుల చైతన్యానికి వన భోజన కార్యక్రమం మన ఐక్యతకు పాటుపడుతుందని గుర్రం శ్రీనివాసులు యాదవ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎలగాల వెంకటేశ్వర్లు, గుర్రం నాగేశ్వరరావు, యూత్ నాయకులు సన్ను వినీత్, తదితరులు పాల్గొన్నారు.

రూ.60వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : ఆత్మకూరు మున్సిపాలిటిలో ఇటీవల మృతి చెందిన ఆరు కుటుంబాల వారికి శనివారం నిత్య అన్నదాత సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. 1వ వార్డు పరిధిలోని మొలతాటి వెంకటస్వామి, 3వ వార్డుకు చెందిన నలిశెట్టి మహేష్, 10వ వార్డుకు చెందిన షేక్ మున్న, 12వ వార్డుకు చెందిన కోడూరు రామయ్య, 13వ వార్డుకు చెందిన ఆళ్ల చెన్నకేశవులు, 20వ వార్డుకు చెందిన షేక్ మహబూబిలు ఇటీవల మృతి చెందడంతో వారికి ఒక్కో కుటుంబానికి రూ.10వేల వంతున మొత్తం రూ.60వేలు అందజేశారు. ఆయనవెంట ట్రస్టు సభ్యులు రాంపల్లి ప్రసాద్ రెడ్డి ఉన్నారు.

బిర్సా ముండాకు నివాళులు

ప్రజాశక్తి-కావలి : స్వాతంత్ర్య సమరయోధుడు, ఆదివాసీల ఆరాధ్య దైవం బిర్సాముండా జీవితం పలువురికి ఆదర్శప్రాయం అని జిల్లా ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు మాలకొండా రెడ్డి తెలిపారు. శనివారం వెంగళరావు నగర్‌లోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల బాలురులో "జన్ జాతీయ గౌరవ్ దివస్" బిర్సాముండా 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిర్సాముండా చిత్ర పటానికి ప్రిన్సిపాల్ నరేంద్ర శ్యాం సుధాకర్, సామాజిక వేత్త మాలకొండా రెడ్డి పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు.

'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ ప్రాంగణంలో శనివారం మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ప్రాంగణంలోని మరుగుదొడ్లను బ్లీచింగ్ ద్వారా శుభ్రం చేశారు. మున్సిపల్ కాంప్లెక్స్‌లో మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో యూనాని వైద్యులు అబ్దుల్ రజాక్, మాజీ ఎఎంసి ఛైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షుడు సంతోష్ కుమార్, టిడిపి రాష్ట్ర మహిళా నాయకురాల పులిమి శైలజారెడ్డి, వైస్‌చైర్మన్ సర్థార్, కౌన్సిలర్లు సూరా భాస్కర్ రెడ్డి, కొప్పోలు రమాదేవి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్లను బలోపేతం చేయాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లల సంఖ్య తగ్గుతున్న సందర్భంలో వస్తున్న ఇబ్బందులను అధిగమించటానికి అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని జిల్లా సిఐటియు నాయకురాలు రెహానాబేగం పేర్కొన్నారు. అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలపై బోగోలు సచివాలయం-2 పంచాయతీ అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 3 సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్‌వాడీ కేంద్రంలోనే ఉండేవిధంగా ప్రభుత్వం జిఒ ఇవ్వాలని, అంగన్‌వాడీ కేంద్రంలోని, పిల్లలకు కూడా తల్లికి వందనం అమలు చేయాలని, అంగన్‌వాడీల



వినతిపత్రం అందజేస్తున్న రెహానాబేగం

సంబంధించి సాధికార సర్వేలో సంక్షేమ పథకాలకు అడ్డుగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు అనే పదం తొలగించి అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. పిల్లలకు చదువుకు నేందుకు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, తల్లికి వందనం పథకం అమలు చేయాలని, 5జి స్మార్ట్ ఫోన్‌ను వెంటనే ఇవ్వాలని, ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పనిభారాన్ని రద్దు చేయాలని అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలకు యూనిఫారం, బూట్లు, టై ఇచ్చి, 4గంటలకు ఉంటున్నందుకు స్నాక్స్ కూడా ఇవ్వాలని, ఆ పిల్లలకు కూడా తల్లికి వందనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సచివాలయంలో శనివారం అర్జీలు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక అంగన్‌వాడీ వర్కర్ పెంచలమ్మ, మహాలక్ష్మి వరలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి రూ.12లక్షల కోట్ల పరిశ్రమలు



మాట్లాడుతున్న చెంచలబాబుయాదవ్

ప్రజాశక్తి-ఉదయగిరి : 60 దేశాల ప్రతినిధులు రావడంతో ఆంధ్ర రాష్ట్రానికి రూ.12 లక్షల కోట్ల పరిశ్రమలకు ఒప్పందాలు విజన్ ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో వస్తున్నాయని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక మన ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలో జరిగిన పరిశ్రమల సదస్సుకు భారీ పెట్టబడును తీసుకురావడం చిత్రాత్మక నిలయమన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలకు పెట్టుబడును పెట్టేటందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయి నుంచి సుమారు 60 దేశాల ప్రతినిధులు విచ్చేయడం రాష్ట్రానికి రూ.12 లక్షల కోట్ల పరిశ్రమలకు ఒప్పందాలు చేసుకోవడం ఇది ఒక చరిత్ర నిర్ణయమని, కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. ఈ పరిశ్రమల వల్ల రాబోవు రోజులలో 13 లక్షల ఉద్యోగాలు ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ అవకాశం కలుగుతుందని గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రం అమర్ రాజా లాంటి పరిశ్రమను పక్క రాష్ట్రం తెలంగాణకు వెళ్లే పరిస్థితులు కల్పించారన్నారు. కార్యక్రమంలో నాయకులు సుమన్ యాదవ్ పాల్గొన్నారు.

శివరామయ్యకు సముచిత పదవి

- ఎంఎల్‌ఎ కాకర్ల నిర్ణయానికి గ్రామస్తుల హర్షం

ప్రజాశక్తి-జలదంకి



జాజుల శివరామయ్యను తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పదవికి ఎంపిక చేయడంపై ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్‌పై చోడవరం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకాలం పార్టీ జెండాలు మోసి స్థానికులకు అండగా ఉన్నందుకు ఎంఎల్‌ఎ శివరామయ్యకు సముచితమైన స్థానం కల్పించారని వారు పేర్కొంటున్నారు. దాదాపు రెండు దశాబ్దాలకు పైగా శివరామయ్య రాజకీయాల్లో కొనసాగుతున్నారు. గ్రామంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుండి ఆ కుటుంబానికి ఆసరాగా నిలిచేవారు. ఎన్నికల సమయంలో నాయకులు వచ్చినప్పుడు తనతోపాటు కష్టపడే కార్యకర్తలను ముందుంచి తాను వెనకుండేవారు. ఇలా తోటి కార్యకర్తలను ప్రోత్సహిస్తూ పార్టీ విజయానికి కృషి చేశారు. పార్టీ అధికారంలో ఉంటే తోటి వారిని ముందు ఉంచేవారు. ప్రతిపక్షంలో ఉంటే అన్నిటికీ తానేయ్యి ముందుండి సమస్యలను ఎదుర్కొనేవారు. గత వైసిపి పాలనలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. గ్రామ బూత్ కన్వీనర్‌గా ఉంటూ స్థానికులకు తలలో నాలుకలా ప్రజల మనిషిగా గుర్తింపు పొందారు. ఈ నేపథ్యంలో సుదీర్ఘకాలం పార్టీ కోసమే పని చేసిన శివరామయ్యకు మండల స్థాయిలో ప్రాధాన్యత కలిగిన ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పదవిని కట్టబెట్టడం పట్ల కాకర్ల సురేష్ చాతుర్యాన్ని మండల స్థాయిలోని అన్ని పార్టీల నాయకులు ప్రజలు ప్రశంసిస్తున్నారు.

గొడుగులు పంపిణీ



ప్రజాశక్తి-కావలి : ఎంఎల్‌ఎ కావ్య కృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా టిడిపి మహిళా నాయకురాలు పద్మావతి శ్రీదేవి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొని ఎంఎల్‌ఎకు శుభాకాంక్షలు తెలియజేశారు. పేదలతో కలిసి పుట్టినరోజు జరపాలన్న పద్మావతి శ్రీదేవి భావన మేరకు, ఎంఎల్‌ఎ కావ్య కృష్ణారెడ్డితో కేక్ కటింగ్ కార్యక్రమం చేపట్టడం మరింత ఆప్యాయంగా మార్చింది. ఈ మేరకు ఎంఎల్‌ఎ చేతుల మీదుగా పేదమహిళలకు గొడుగులు పంపిణీ చేశారు.

ఎంఎల్‌ఎ కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి





కావలి ఎంఎల్‌ఎ కావ్య కృష్ణారెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం కావలి పట్టణం ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నాయకుడు సిద్దు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. కావలి నియోజకవర్గం నలుమూలల నుండి భారీగా తరలి వచ్చిన కూటమి నేతలు, కావ్య టీం కార్యకర్తలు, మహిళలు, యువత కార్యక్రమాన్ని విశేషంగా విజయవంతం చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎంఎల్‌ఎ కావ్య కృష్ణారెడ్డికి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పూలదండలు, పూల వర్షంతో ఆహ్వానించిన కావ్య టీం సభ్యుల ఉత్సాహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం ఎంఎల్‌ఎ చేతుల మీదుగా ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేశారు. కార్యకర్తలు, ప్రజలు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని ఈ సంబరాలను పండగలా జరుపుకున్నారు. అనంతరం స్థానిక ప్రజల కోసం ఏర్పాటు చేసిన దుప్పట్లు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. శీతాకాలం దృష్ట్యా ఈ 'సేవా' కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగించిందని వారు తెలిపారు. వెంటనే అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఎంఎల్‌ఎ ప్రారంభించగా, వందలాది మంది ప్రజలు పాల్గొన్నారు. ఎంఎల్‌ఎను చూసి ఆశీర్వదించేందుకు, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపేందుకు నాయకులు, మహిళలు పెద్దసంఖ్యలో పోటీ పడ్డారు. ఎంఎల్‌ఎపై ప్రజల్లో ఉన్న అభిమానాన్ని మనోహరంగా ప్రతిబింబించిన ఈ దృశ్యాలు ప్రాంగణం మొత్తాన్ని మరింత రంగురంగులుగా మార్చాయి. జనసేన నాయకుడు సిద్దు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో కావ్య టీంసభ్యులు, యువత, మహిళలు, స్థానిక ప్రజలు, పాల్గొని ఎంఎల్‌ఎ జన్మదిన వేడుకలు మహోత్సవంలా జరిపారు.

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు బజార్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బోగోలు మండలం చెంచులక్ష్మిపురంలోని నాగులవరం ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం కార్యాలయ ప్రాంగణంలో చిలకపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎంఎల్‌ఎ వెంకట కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేక్ కటింగ్ నిర్వహించి పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేసి, సుమారు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాగులవరం పిఎసిఎస్ అధ్యక్షులు చిలపాటి వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ వాయిల సుధాకర్, సొసైటీ డైరెక్టర్ లక్కాకుల మాధవరావు, మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు కంచాల తిరుమలేష్, ఎల్.సుధీర్ బాబు, బోగిని ప్రభాకర్, కాంట్రా రఘురాం నాయుడు, ఎన్నాబత్తిన వెంకటేశ్వర్లు, మండల బిజెపి అధ్యక్షులు వీరాల శ్రీనివాస్, జిల్లా నాయకులు నూకసాని, శ్రీనివాసులు, మండల బిటిడిపి అధ్యక్షులు గోచిపాతల సంజయ్, తదితరులు పాల్గొన్నారు. బోగోలు పంచాయతీ మాజీ సర్పంచ్ పాట్టిబోర్ ఆధ్వర్యంలో మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు మేతకు వెంకటేష్ (అబ్బులు), సీనియర్ నాయకులు కొల్ల రవీంద్ర, దేవరాల తిరుపతి, పార్వతమ్మ, ఎంపీపీ పాఠశాలలో నీ పిల్లలకు కేకును కట్ చేసి చాక్లెట్లు అందజేశారు. కొండ బిట్రగుంట టిడిపి సీనియర్ నాయకులు రాయి విజయ్ యాదవ్ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల నిర్వహించారు.

గ్రంథాలయంలో పుస్తకాల ప్రదర్శన



ప్రజాశక్తి-కోవూరు

కోవూరు శాఖ గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఎం.డి.ఒ. రమణారెడ్డి, గ్రంథాలయ రీడర్స్ కమిటీ సభ్యులు ఆర్.సత్యనారాయణ, రిటైర్డ్ లైబ్రేరియన్ జి డి శంకరయ్య, యువకవి మునీంద్ర, ఎం.శ్రీనివాసులు రెడ్డి, విశ్రాంత ఉద్యోగి అప్పల సుబ్బారావు, స్కూల్ హెడ్ మాస్టర్ టి.భారతి పాల్గొన్నారు. కార్యక్రమంలో స్కూల్ బాలబాలికలు, గ్రంథాలయ పాఠకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లైబ్రేరియన్ జె.సురేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

భవిత కేంద్రం వద్ద జంగిల్ క్లియరెన్స్

ప్రజాశక్తి బిట్రగుంట

విశ్వనాథరావుపేట పంచాయతీ ఇస్కపాలెం లోని భవిత కేంద్రం వద్ద జంగిల్ తొలగించేందుకు దాత 9వ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ ఇందుపూరు రామ్మోహన్ రెడ్డి ముందుకు వచ్చారు. భవిత కేంద్రం సమీపంలో తరచూ విష సర్పాలు సంచరించడంతో సహిత ఉపాధ్యాయులు కళ్యాణి, కత్తాయిని మండల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అధికారులు స్పందించడంతో దాతలు ముందుకు వచ్చారు. కోవూరుపల్లికి టిడిపి సీనియర్ నాయకులు, 9వ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ ఇందుపూరు రామ్మోహన్ రెడ్డి సొంత నిధులు వెచ్చించి జెసిబి సహాయంతో జంగిల్ తొలగించారు.

రహదారులు రక్తసిక్తం..

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో అనునిత్యం రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. రాత్రి పగలు అన్న తేడా లేకుండా సకాలంలో తమ యజమాని సూచించిన గమ్య స్థానం చేరుకోవాలన్న ఆలోచనతో ఒకరు.. మద్యం మత్తులో మరి కొంతమంది, నిద్రమత్తులో కొంత మంది వాహనాలు నడపటం వల్ల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నగరంలో ముఖ్యంగా సుందరయ్య కాలనీ జంక్షన్, చింతారెడ్డిపాళెం జంక్షన్, ఎన్‌టిఆర్ నగర్ జంక్షన్ ఇలా అనేక ప్రాంతాలల్లో ప్రతినిత్యం ఏదోక చోట రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోవడం, అభం.. శుభం.. తెలియని అమాయకపు ప్రజలు మృత్యువాత పడటం పరిపాటిగా మారిపోయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం ఈ రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవడం వైపు దృష్టి కేంద్రీకరించడం లేదు. డిసెంబరు, జనవరి రెండు నెలల్లో మంచు ఎక్కువగా పడుతుంది. ఈ నేపథ్యంలో రోడ్డు దాటే ప్రయత్నం చేసే వారు, వాహనాలను ఓవర్ టేక్ చేసే వారు ఎదురుగా వస్తున్న వాహనాల వేగాన్ని అంచనాలు వేయలేకపోవడంతో రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరిగేందుకు అవకాశం ఉంది. అంతే కాకుండా జాతీయ రహదారిపై అక్కడక్కడా ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ దశలో ఉన్నందు వల్ల హెచ్చరిక బోర్డులు లేని కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకొనే అవకాశాలున్నాయి. నాలుగు రోడ్ల కూడళ్ల వద్ద, జాతీయ రహదారి సమీపంలో ఉన్న సర్వీసు రహదారుల వద్ద, జనసాంద్రత అధికంగా ఉన్న ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్న సమయంలో ట్రాఫిక్ పోలీసులు హడావిడి చేయడం కనిపిస్తుంది. ఈ ప్రమాదాలు నియంత్రించేందుకు, ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపించేందుకు ట్రాఫిక్ పోలీసులు, అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్తిక మాసం సందర్భంగా నగరంలోని విఆర్‌సి క్రీడా మైదానం, ఏసి సుబ్బారెడ్డి క్రీడామైదానంలో పూజా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. 58వ జాతీయ గ్రాంథాలయ వారోత్సవాలు నగరంలో జిల్లా అధికార యంత్రాంగం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమానికి విశేష స్పందన కనిపిస్తుంది. మున్సిపల్ కార్మికులు తమ సమస్యకు కూటమి ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం పరిష్కారం చూపించాలని డిమాండ్ చేస్తూ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గడిచిన 12 రోజుల నుంచి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 12 రోజుల నుంచి తమకు రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని, సమ్మెకాలపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిరసన ధర్నా చేస్తున్నా అధికారులనుంచి ఎటువంటి స్పందన రాకపోవడం పట్ల కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపించాలని, ఉద్యోగ నియామకాలు చేపట్టి మానసిక వత్తిడి తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో ఆర్‌టిసి బస్టాండ్ డిపోల ఎదుట కార్మికులు ధర్నా చేపట్టారు. చింతారెడ్డిపాళెం జంక్షన్ ప్రాంతంలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆ బ్రిడ్జి సాధన కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న పోరాట తీవ్రతను తగ్గించేందుకు, ప్రజలను తప్పుదారి పట్టించేందుకు టిడిపి నాయకులు పొంతన లేని ప్రకటనలో చేయడం, ఎన్‌హెచ్ అధికారులు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి అంగీకారం తెలిపినట్లు సోషల్ మీడియాలో ప్రకటనలు వస్తున్నాయి.

వీక్షణం

ఈ ప్రకటనలు తాము ఎటువంటి పరిస్థితుల్లో నూ నమ్మేది లేదని, మంత్రి, ఎంపి, కలెక్టర్, ఎన్‌హెచ్ అధికారులు అందరూ ఒక వేదికపై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా ప్రకటన చేయాలని, ఏదేమైనా అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం అయ్యే వరకు తాము చేస్తున్న పోరాటాన్ని విరమించే ప్రసక్తే లేదంటూ నేడు మానవహారం నిర్వహిస్తున్నట్లు సాధన కమిటీ ప్రకటించింది. మతోన్మాద, ఉగ్రవాదులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఢిల్లీ, ఎర్రకోట ప్రాంతంలో చోటు చేసుకున్న ఘటనలో మృతి చెందిన వారికుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తూ నగరంలో ప్రజాసంఘాలు నిరసన ప్రదర్శన చేపట్టాయి. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ, ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వైసిపి జిల్లా వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేపట్టింది.

రెడ్‌క్రాస్ సభ్యుడిగా రవిప్రకాష్

ప్రజాశక్తి-కావలి




ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, రాష్ట్ర శాఖపాలక మండలి సభ్యునిగా కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్ ప్రమాణ స్వీకారం చేశారు. రెడ్‌క్రాస్ రాష్ట్ర శాఖ ఎన్నికలు శనివారం విజయవాడలోని రెడ్‌క్రాస్ రాష్ట్ర కార్యాలయంలో జరిగాయి. రాష్ట్రంలోని అన్నీ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యుల ప్రమాణస్వీకారం, అనంతరం రాష్ట్ర పదాధికారుల ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా నూతనంగా చైర్మన్‌గా ఎన్నికైన వైడి రామారావు మాట్లాడుతూ రవిప్రకాష్ సుదీర్ఘ కాలంగా రెడ్‌క్రాస్ ఉద్యమంలో పాల్గొంటూ, 1998 నుండి కావలి రెడ్‌క్రాస్ కార్యదర్శిగా, చైర్మన్‌గా జిల్లా కార్య వర్గ సభ్యునిగా పలు బాధ్యతలు నిర్వహించడంతో పాటు కావలి లాంటి చిన్న పట్టణంలో ఆధునిక రక్తకేంద్రం తదితర సేవలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేశారని, ఆయన సేవలను నూతనంగా ఏర్పడిన జిల్లాల చైర్మన్లు వినియోగించుకోవాలని కోరారు. రవిప్రకాష్ మాటాడుతూ మూడవ పర్యాయం రాష్ట్రపాలక మండలి సభ్యునిగా నెల్లూరు జిల్లా నుండి ఎంపిక చేసిన కలెక్టర్ హిమాన్షు శుక్లాకు, తన పేరు సూచించిన జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ వాకాటి విజయ కుమార్ రెడ్డి, జిల్లా పాలక మండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

అంత:రాష్ట్ర పెట్రోల్‌బంకు దొంగల ముఠా అరెస్ట్



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పెట్రోల్ బంకులను లక్ష్యంగా చేసుకుని వివిధ జిల్లాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అంత:రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆత్మకూరు డిఎస్‌పి కె.వేణుగోపాల్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం సిఐ గంగాధర్, పలు స్టేషన్ల ఎస్సైలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. డిఎస్‌పి మాట్లాడుతూ అనాల శివ గతంలో పలు పెట్రోల్ బంకుల్లో పని చేసిన అనుభవంతో స్వైపింగ్ మిషన్లలో ఉన్న నగదు బదిలీ ప్రక్రియను దుర్వినియోగం చేయడం ద్వారా సొమ్మును తమ ఖాతా ల్లోకి మళ్లించే పద్ధతిని ఉపయోగించాడన్నారు. మిర్యాలగూడలో మొదటి దశలో సుమారు రూ.2లక్షలు మోసానికి పాల్పడ్డాడని, తరువాత ఒంటరిగా మేడి కొండ, జగ్గయ్యపేట, కోదాడ, సూర్యాపేట, నాగార్జునసాగర్ ప్రాంతా ల్లో మరో రూ.1.75 లక్షలు నగదును ఇదే విధంగానే దోచుకున్నాడని తెలిపారు. ఆ సమయంలో నాగార్జునసాగర్ పోలీసులు అతన్ని అరెస్ట్ చేసి జైలుకు పంపారన్నారు. నల్గొండ జైల్లో శిక్ష అనుభవి స్తుండగా అక్కడే నల్లమల ఎర్రబ్బాయితో పరిచయం ఏర్పడిందని, బయటకు వచ్చిన తరుఔవాత ఇద్దరూ కలిసి తిరిగి వరుస దొంగతనాలకు పాల్పడ్డారని, కర్నూలు, నంద్యాల, భీమవరం, నాగూర్‌కర్నూలు, మాచవరం, జలదంకి, సంగం ప్రాంతాల్లో పలు దొంగతనాలు చేశారన్నారు. వివిధ పెట్రోల్ బంకుల్లో నగదు ఫోన్‌పే ద్వారా డబ్బులు పంపి తిరిగి స్వైపింగ్ మిషన్‌ల ద్వారా నగదును తమ ఖాతాల్లోకి మళ్లించడం, అలాగే కొన్ని చోట్ల బంక్ ఆఫీస్ రూమ్‌లలో చొరబడి డ్రాయర్‌ల్లోని డబ్బులను తీసుకెళ్లడం వంటి పద్ధతులను అనుసరించారన్నారు. మాచవరం గ్రామంలో ఒక ఇంటి ముందున్న పల్సర్ మోటార్ సైకిల్‌ను కూడా దొంగిలించి దానిపైన తిరిగినట్లు పోలీసులు తెలిపారన్నారు. అనాల శివ, నల్లమల లూథర్ వలను ఆత్మకూరు టౌన్‌లోని బైపాస్ రోడ్డులో పాలిటెక్నిక్ కాలేజీ సమీపంలోని బస్ షెల్టర్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించినందుకు సిఐ గంగాధర్ రావు, ఎస్ఐలు జిలాని, తిరుమల రావు, పలువురు కానిస్టేబుళ్లను అభినందించారు.

వధూవరులకు ఎంఎల్‌ఎ ఆశీర్వాదం



ప్రజాశక్తి-కావలి : కావలి టిడిపి సీనియర్ నాయకుడు, పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు – ధనలక్ష్మి కుమారుడు గౌతమ్ వివాహ రిసెప్షన్ కార్యక్రమం కావలి ఎస్.ఎం.కె. కళ్యాణ మండపంలో అద్భుతంగా జరిగింది. వధూవరులను ఆశీర్వదించేందుకు పెద్ద సంఖ్యలో కుటుంబసభ్యులు, బంధువులు, పట్టణప్రజలు, రాజకీయ నాయకులు, ప్రముఖులు, అభిమానులు హాజరయ్యారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో సాగిన ఈ రిసెప్షన్ కార్యక్రమంలో కావలి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంఎల్‌ఎ కావ్య కృష్ణారెడ్డి కొత్తజంటను ప్రత్యేకంగా ఆశీర్వదిస్తూ "గౌతమ్, వధువు దాంపత్య జీవితం ప్రేమ, పరస్పర గౌరవం, అవగాహనతో నిండి సుఖసంతో షాలతో కొనసాగాలని స్వామివారి ఆశీస్సులు ఉండాలి" అని ఆకాంక్షించారు. రిసెప్షన్‌కు హాజరైన ఎంఎల్‌ఎ జన్మదినాన్ని పురస్కరించుకొని, వధూవరుల సమక్షంలో ప్రత్యేకంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమాన్ని కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఎంఎల్‌ఎకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, వివిధ వార్డుల నాయకులు, వ్యాపార వర్గాలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

In The Court of The Principal Junior Civil Judge : Nellore

O.S.No. 4 / 2022

M/s. Union Bank of India,
Rep.by its Branch Manager,
Stonehousepet Nellore, - Plaintiff

Vs

M/s. G.S.Foods, Rep.by its Proprietor
Jerripothu Nagalakshmi,
Ananthavaram Village - Defendant

Notice to Defendant

M/s. G.S.Foods,
Rep.by its Proprietor
Jerripothu Nagalakshmi,
W/o **Sathyam Naidu,**
Ananthavaram Village,
Dagadarthi Mandal,
SPSR Nellore District.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టులో బ్యాంక్‌లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే08-12-2025ది** కి వాయిదా అయివున్నది. ఆ రోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామిశెట్టి సుభాషిణి, M.A., L.L.M., P.hd.,
వాది తరపు అడ్వకేటు, నెల్లూరు.

In the Court of the Principal District Judge : Nellore.

I.A.No. 428 / 2025

A.S.No. / 2025

A.P.State Waqf Board, Rep.by its Chief Executive Officer, ImdadGhar Building, 4th Floor, Kaleswararao Market, Vijayawada, Krishna District. - Petitioner / Appellant

Vs

1. The Land Acquisition Officer -cum- Revenue Divisional Officer, Kavali, SPSR Nellore District. - 1st Respondent/Referral Officer

2. Kondareddy Ramana Reddy, and 67 others - Respondents / Claimants

Notice

To,
R2. Kondareddy Ramana Reddy,
S/o not known to the Appellant,
resident of Kavali Town,
SPSR Nellore District.
R4. Punuru Rami Reddy,
S/o not known to the Appellant,
resident of Kavali Town,
SPSR Nellore District.
5 Dasari Tirupathi.
6. Kata Srinivasulu
7. Kata Surendra Reddy
8. Sivarami Reddy
9. Damisetty Sudheer Babu
10. Damisetty Srinivasulu
11. Uyyala China Narasimham
12. Uyyala China Narasimham
13. Damisetty Poorna Chandra Rao
14. Uyyala China Narasimham
15. Damisetty Poorna Chandra Rao
16. Tambi Ramanamma
17. Allampati Balakrishna Reddy
18. Tambi Ramanamma
19. Allampati Bala Krishna Reddy
20. Ponnaganti Papaiah
21. Ponnaganti Ramamurthy
22. Uyyala China Narasimham
23. Tambi Ramanamma
24. Sandu Polaiah
25. Pulimi Seenaiah
26. Mannam Venkaiah
27. Tulluru Venkata Ramanamma
28. Tulluru Yanadaiah
29. Sandu Venkateshwarlu
30. Talluru Tirupathi
31. Tulluru Chennaiah
32. Tata Tirupathi
33. Uppala Kallaiah
34. Kora Venkateshwarlu
35. Kora Venkateshwarlu
36. Uppagunta Sankaramma
37. Mogali Durgaiah
38. Tata Lakshmaiah
39. Tata Lakshmaiah
40. Kora Jalaiah
41. Kora Peda Venkateshwarlu
42. Mannem Musalaiah
43. Mannem Ramanaiah
44. Janigarla Rama Murthy
45. Janigarla Rama Murthy
46. Bandal Tirupathi
47. Uda Yanadi
48. Tulluru Audinarayana
49. Tulluru Venkaiah
50. Segu Lakshmaiah
51. Uppala Jalaiah
52. Tulluru Srinivas
53. Tulluru Krishnaiah
54. Tulluru Janardhan
55. Issarapu Annapurnamma
56. Ponnuru Sriramulu
57. Ponnaganti Venkamma
58. Mathina Sarojanamma
59. Jampani Venkaiah
60. Tulluru Sekhar
61. Tambi Tulluru Sekhar
62. Domaraju Kamalamma,
D/o Not Known to the Appellant,
resident of Kavali Town, SPSR Nellore District.
63.Sreeramagiri Ramesh,
Sadasivarao, Occ: Bank employee,
resident of Kakinada Town,
East Godavari District.
64. Sreeramagiri Suresh,
S/o Sadasiva rao, resident of Kavali,
SPSR Nellore District.
66. Tata Padmavathi
67. Tata Karthik
68. Tata Kiran,
resident of Kavali, SPSR Nellore District.

పై నెంబరున పిటిషనరు / అప్పిలెంట్ అప్పిలు దాఖలు చేయడంలో ఆలస్యమైనందున ఆలస్యాన్ని మన్నించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో సెక్షన్ 5 ఆఫ్ లిమిటేషన్ యాక్ట్ ప్రకారం పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే26-11-2025 ది**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

షేక్.యూసఫ్, బి.కాం., బి.ఎల్.,
పిటిషనరు / అప్పిలెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

నేత్రదానం

ప్రజాశక్తి-విడవలూరు

స్థానిక జాన్ పేటలో నివాసం ఉంటున్న ఎల్లు అన్నమ్మ (80) అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలను మనసేవా సంస్థ సహకారంతో నెల్లూరు మోడరన్ ఐ హాస్పిటల్ కి దానం చేశారు. కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు టెక్నీషియన్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

దివస్ ముగింపు ఉత్సవాలు

ప్రజాశక్తి-నెల్లూరు సంక్షేమం

బిర్సాముండా 150వ జయంతిని పురస్కరించుకొని 5వ జనజాతీయ గౌరవ దివస్ కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా నవంబర్ 1నుంచి 15వతేదీ వరకు నిర్వహించమని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి.మల్లికార్జునరెడ్డి తెలిపారు. 15వ తేదీ ముగింపు ఉత్సవంలో భాగంగా ఐటీడీఏ స్థాయిలో ఈరోజు బీవినగర్ లోని గిరిజన భవన్ లో నిర్వహించారన్నారు. ఈ 15 రోజుల కార్యక్రమాలు అన్ని కేంద్ర ప్రభుత్వ గిరిజనం మంత్రిత్వ వ్యవహారాల శాఖ, ట్రైబల్ కల్చర్ అండ్ ట్రైనింగ్ మిషన్ వారి ఆధ్వర్యంలో జరుపబడ్డాయని తెలిపారు.



ఉల్లాసం-ఉత్సాహం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: మండలం లోని పెనుబల్లి మెయిన్ ప్రాథమిక పాఠశాలలో 3వ శనివారం సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ చీదరాల చెన్నయ్య పాఠశాల విద్యార్థులతో కలసి "నో బ్యాగ్ డే" సందర్భంగా కృత్యాలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉల్లాసంగా-ఉత్సాహంగా కృత్యాలలో పాల్గొని "తోలు బొమ్మలతో" అధునాతన బోధనా పద్ధతులను ఆనందంగా నేర్చుకున్నారన్నారు. బొమ్మలతో ఉపాధ్యాయులు చెప్పిన అభినయ గేయాలు, ఆటలు, పాటలు, వివిధ మెలకువలను ఉత్సాహంగా అభ్యసించారని తెలిపారు. ఒత్తిడి లేని కృత్యాలను వినూత్న రీతిలో అభ్యసనం చేయడం ద్వారా విద్యార్థుల సర్వతోముఖాభివద్ధి చెందుటకు"నో బ్యాగ్ డే "అద్భుతంగా ఉపయోగపడుతుందని ప్రభుత్వ విద్యా విధానాన్ని ఆయన ప్రశంసించారు.



కోవూరు ఎస్ఐగా కె.ముత్యాలరావు

ప్రజాశక్తి-కోవూరు: కోవూరు పోలీసు స్టేషన్ కొత్త ఎస్ఐగా కె.ముత్యాల రావు బాధ్యతలు స్వీకరించారు. శనివారం జరిగిన సాదాసీదా కార్యక్రమంలో ఆయన అనుబంధ సిబ్బందితో సమావేశమై ప్రాధాన్య అంశాలను వివరించారు. ప్రజల సమస్యలకు త్వరితగతిన స్పందించడం, శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని ఆయన స్పష్టం చేశారు.స్థానిక ప్రజలతో సమన్వయం పెంచి, కోవూరు పట్టణంలో నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ముత్యాలరావు తెలిపారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో స్టేషన్ పరిధి పరిస్థితులను అధ్యయనం చేసి, అవసరమైన పోలీసింగ్ చర్యలను అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు.

పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన



మాట్లాడుతున్న చైర్ పర్సన్ మోర్ల సుప్రజ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని మున్సిపాలిటీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణం పెద్దూరులో బెజవాడ బుజ్జమ్మ బాలికల ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ సందర్భంగా శనివారం ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులందరూ ప్రతిరోజూ క్రమం తప్పకుండా స్నానం చేస్తూ, మంచి దుస్తులను ధరించి శుభ్రంగా ఉండాలన్నారు. పరిశుభ్రతపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. కలుషితమైన వాతావరణం నుంచి బయటపడి స్వచ్ఛమైన వాతావరణం లభించాలంటే మొక్కలను నాటడమే పరిష్కారమన్నారు. ఇళ్లలోని చెత్తాచెదారాలను వీధులలో కాలువలలో వేసి అపరిశుభ్రంగా మార్చవద్దని విద్యార్థులు వారి తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. మురుగుకాలువ ప్రవాహానికి అంతరాయం కలిగించకుండా ఎటువంటి ప్లాస్టిక్ వ్యర్థాలను వేయకుండా పారిశుధ్య కార్మికులకు సహకరించాలని కోరారు. తద్వారా డెంగీ, మలేరియా లాంటి విష జ్వరాలు దరిచేరవన్నారు. అనంతరం బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వారితో కలిసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో కమిషనర్ డి.బాలకృష్ణ, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్ రెడ్డి, కౌన్సిలర్లు కత్తి శ్రీదేవి, తాళ్ల వైష్ణవి, ప్రధానోపాధ్యయురాలు సుజాత, మెప్మా సిఒ నర్మదా, సచివాలయ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి సాధనలోసొసైటీ పాత్ర కీలకం



మాట్లాడుతున్న చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) పి.వి రమణ మూర్తి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధనలో, మెరుగైన ప్రపంచాన్ని నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర అత్యంత కీలక మని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) పి.వి రమణ మూర్తి పేర్కొన్నారు. మండలంలోని పేడూరు పిఏసీఎస్ లో శుక్ర వారం 72వ అఖిల భారత సహకార సంఘాల వారోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవస్థాపకత, ఉపాధి కల్పన, నైపుణ్య అభివృద్ధిని పెంపొందించడంలో సహకార సంఘాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని చెప్పారు. ఈ నెల 20వ తేదీ వరకు అఖిల భారత సహకార సంఘం వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతుల అభివృద్ధే సహకార సంఘాల అసలైన లక్ష్యమన్నారు. పేడూరు సంఘం ద్వారా రైతులకు రుణాలు, ఎరువులు, విత్తనాలు, ధాన్యం కొనుగోలు సేవలు పారదర్శకంగా అందిస్తున్నామని స్పష్టం చేశారు. సందర్భంగా పేడూరు పిఏసీఎస్ అధ్యక్షులు గూడూరు నారాయణ సహకార జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి వి శిరీష రాణి, క్రిబ్కో ఫీల్డ్ మేనేజర్ మురళీధర్ రెడ్డి, రైతులకు వ్యవసాయంపై అవహగాహన కల్పించారు.

విద్యార్థినులకు సానిటరీ ఫ్యాట్స్



మాట్లాడుతున్న ఉపాధ్యాయురాలు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నవాబ్ పేట, బంగ్లా తోటలోని ఆర్పీల సహకారంతో శనివారం ఆర్ఎస్సార్ స్కూల్లో సుమారు 50 మంది పిల్లలకు సానిటరీ ఫ్యాట్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడో శనివారం స్వచ్ఛంద స్వర్ణాంధ్రంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, సామాజిక పరిశుభ్రతలపై విద్యార్థినులకు అవగాహన కల్పించి వారి ద్వారా ప్రతి కుటుంబంలో పరిశుభ్రతపై అవగాహన పొందేలా తల్లిదండ్రులకు తెలియచేయాలని సూచించారు. అదేవిధంగా టాయిలెట్స్ బాత్రూమ్స్ ఏ విధంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలి వారి ఆరోగ్య పరిస్థితులపై అవగాహన కల్పించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితులపై అవగాహన కల్పిస్తూ వారి ఆరోగ్యమే మహాభాగ్యమని చాటిచెప్పి ప్రతి కుటుంబాల్లోనూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అందరూ పరిశుభ్రతను పాటించేలా చేయాలని విద్యార్థులు చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఐబి అంకయ్య, సిటీ మిషన్ మేనేజర్ కవిత, సిఒలు భవాని, రీనా, హైమావతి, ఆర్పీలు రత్నమ్మ, జ్యోతి, సుచరిత, అనురాధ, మంజుల, పద్మ, లక్ష్మీ పాల్గొన్నారు.

రాజకీయ వ్యయాలు బహిర్గతం చేయాలి



ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

రాజకీయ నాయకుల ఖర్చులను ప్రభుత్వం బహిర్గతం చేయాలని, అడ్వకేట్ వి.దశధర రామిరెడ్డి కోరారు. స్థానిక జర్నలిస్టు భవన్ ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల ఖర్చులను, ప్రభుత్వం ప్రకటన చేస్తుందని తెలిపారు. రాజకీయ నాయకుల ఖర్చులు ప్రకటించడంలో, పారదర్శకత లోపిస్తుందని ఆరోపించారు. ఎన్నికైన రాజకీయ ప్రతినిధుల జీతాలు, అలవెన్సు, పెన్షన్లు, అధికారిక నివాసాలు, వాహనాలు, కార్యాలయ నిర్వహణ, భద్రత, ప్రత్యేక సిబ్బంది అన్ని ఖర్చులను బహిర్గతం చేయాలన్నారు. ఏడాదిలో రెండుసార్లు రాజకీయ ఖర్చులను ప్రభుత్వం ప్రకటించాలని కోరారు.



కోవూరులో న్యాయవిజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు టిఎన్సి కళాశాలలో మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి చైతన్య పాల్గన్నారు. విద్యార్థులతో మాట్లాడిన ఆమె, చదువు మన హక్కు మన చుట్టూ చదవని వారు ఉంటే వారిని ప్రోత్సహించే బాధ్యత కూడా మనదే అని సూచించారు. 14 సంవత్సరాల లోపు పిల్లలు ఎక్కడైనా పనులు చేస్తూ కనిపిస్తే వెంటనే లీగల్ సర్వీస్ కమిటీకి సమాచారం అందించాలని ఆదేశించారు. చదువుతో పాటు సమాజానికి కొంత సమయం కేటాయించే అలవాటు పెంపొందించుకోవాలని విద్యార్థులను ప్రేరేపించారు. అనంతరం విద్యార్థులకు పలు న్యాయ సంబంధిత సూచనలు, జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో కాలేజీ అధ్యాపకులు, కమిటీ సభ్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంఎల్ఎ సోమిరెడ్డి

తెలుగు యువత అధ్యక్షులుగా 'గంగపట్నం'

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

టీడీపీ అధిష్టానం తెలుగు యువత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను నియమించింది. ఈ మేరకు మండల తెలుగు యువత అధ్యక్షులుగా కోవెర పాలెం గ్రామానికి చెందిన గంగపట్నం సుధీర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి ఆశీర్వాదంతో తనకు మండల తెలుగు యువత అధ్యక్ష పదవి దక్కిందని తెలిపారు. తనకు తెలుగు యువత అధ్యక్ష పదవిని కట్టబెట్టిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సర్వేపల్లి తెలుగుదేశం పార్టీ సమన్వయ కర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సుధీర్ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహశీల్దార్

పుస్తక పఠనంపై అవగాహన

ప్రజాశక్తి-విడవలూరు

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు పుస్తక ప్రదర్శన పుస్తక పఠనం లైబ్రరీ విశిష్టత పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విడవలూరు తహశీల్దార్ చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాల, లైబ్రరీ ప్రాముఖ్యత పుస్తకాలు చదవడం వంటి పలు విషయాల గురించి విద్యార్థిని విద్యార్థులకు సలహాలు, సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో అక్షర స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసులు, వారి సిబ్బంది, జెడ్పి హైస్కూల్ యాజమాన్యం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. విడవలూరు శాఖ గ్రంథాలయంలో జరుగుతున్న వారోత్సవాలను విడవలూరు ప్రజలు విద్యార్థిని, విద్యార్థులు ఉపయోగించుకోవాలని లైబ్రేరియన్ నిరూప పాల్గొన్నారు.